జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
సోమవారం 9-6-2025
పేజీలు : 5

# ఇంతింతై వటుడింతై...!



## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ రాజకీయ ప్రస్థానం

**జగిత్యాల,జూన్ 8, (ప్రజాజ్యోతి)**

జగిత్యాల జిల్లాలోని ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ రాజకీయ ప్రస్థానం 1982లో గోదావరిఖని జూ. కళాశాల ఎన్ స్ యూ ఐ అధ్యక్షుడిగా మొదలైంది. ఆ తర్వాత ఎన్ స్ యూ ఐ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1999లో మేడారం అసెంబ్లీ స్థానానికి పోటీ చేసి ఓడారు. జడ్పీటీసీ లో ధర్మారం జడ్పీటీసీ గా, 2010-2012 కరీంనగర్ జెడ్పి చైర్మెన్ గా పనిచేశారు. 2009, 2010, 2014, 2018లో ధర్మపురి కాంగ్రెస్ అభ్యర్థిగా ఓడారు. 2023లో గెలిచి మంత్రి అయ్యారు.



# అడ్లూరికి అమాత్య పదవి

**- నిరాశలో 'కవ్వంపల్లి' శిబిరం - ఉమ్మడి జిల్లా నుంచి మూడో మంత్రి - ఎమ్మెల్యేగా ఎన్నికైన ఏడాదిన్నరలో ఎమ్మెల్యే, విప్, మంత్రి**

**కరీంనగర్ :** రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో ఉమ్మడి జిల్లాకు మూడో మంత్రి పదవి దక్కింది. ధర్మపురి శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను మంత్రి పదవి వరించింది. మంత్రివర్గ విస్తరణ అంశం చర్చకు రాగానే మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ధర్మపురి శాసనసభ్యుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్లు తెరపైకి వచ్చాయి. చివరి నిమిషం వరకు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకే అవకాశం దక్కుతుందని భావించినా గవర్నర్‌కు మంత్రుల జాబితా వెళ్లే దశలో లక్ష్మణ్‌కుమార్ పేరు దానిలో చోటు చేసుకున్నది. దీంతో మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచిన లక్ష్మణ్‌కుమార్ రాష్ట్ర కేబినేట్‌లో మంత్రి పదవిని చేపట్టారు. ఐదుసార్లు అసెంబ్లీకి పోటీచేసిన విజయం సాధించలేకపోయిన ఆయన మొదటిసారి గెలిచి 18 నెలల కాలంలో అటు ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్‌గా, మంత్రిగా ఎదుగుతూ వచ్చారు. మంత్రి పదవి వచ్చినట్లే వచ్చి చేజారిపోవడంతో కవ్వంపల్లి సత్యనారాయణ, ఆయన వర్గీయులు తీవ్ర నిరుత్సాహానికి లోనయ్యారు. ఎన్ఎస్‌యూఐ సభ్యుడిగా విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లోకి వచ్చిన లక్ష్మణ్‌కుమార్ నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్‌ను వీడకుండా పార్టీకి విధేయుడిగా ఉంటూ వస్తున్న నేపథ్యంలోనే ఆయనకు మంత్రి పదవి దక్కిందని భావిస్తున్నారు. చెన్నూరు శాసనసభ్యుడు డాక్టర్ వివేక్ వెంకటస్వామికి(మాల) మంత్రి పదవి ఖరారు కాగానే మాదిగ సామాజికవర్గం నుంచి మరొకరిని మంత్రివర్గంలోకి తీసుకోవాలనుకున్నారు. అప్పుడు కవ్వంపల్లి సత్యనారాయణ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్లు పరిశీలనకు వచ్చాయి. సుదీర్ఘకాలంగా పార్టీనే నమ్ముకుని ఉన్న లక్ష్మణ్‌కుమార్‌కు అవకాశం కల్పించినట్లు చెబుతున్నారు.



3

## డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్**

## కోడెల పంపిణీకి ఏర్పాట్లు చేయాలి

**వేములవాడ జూన్ 8:** వేముల వాడ రాజరాజేశ్వర స్వామివారి గోశాలలోని కోడెల పంపి ణీకి ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ సందీప్‌కు మార్ ఝా గోశాల నిర్వాహకులకు సూచించారు. తిప్పాపూ ర్ గోశాలను ఆదివారం కలెక్టర్ ఆకస్మికం గా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోశాలలో ఉన్న ఆరోగ్యవంతమైన కోడెలు స్థానిక రైతులకు ఉచితంగా సోమవారం పంపిణీ చేస్తున్నామని, కోడెల పంపిణీకి పక డ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# నిమ్మపెల్లిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం

**కొనరావుపేట: జూన్.8(ప్రజా జ్యోతి)**
వీరందరూ ఒకే పాఠశాలలో 10 సంవత్సరాల పాటు విద్యాభ్యాసం చేశారు అల్లరి పనులు చేస్తూ ఆడిపాడుకున్నారు చదువుల కోసం వేరూ వేరూ ప్రాంతాలకు వెళ్లి జీవితంలో స్థిరపడ్డారు 20 సంవత్సరాల తర్వాత మండలంలోని నిమ్మ పెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(2005-06) సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు పూర్వ విద్యార్థులు బాల్య మిత్రులను ఉపాధ్యాయులను కలిసి చిన్నప్పుడు ఆడిన ఆటలు పాడిన పాటలు చిలిపి చేష్టలు గుర్తు చేసుకున్నారు తమకు విద్యా బుద్ధులు నేర్పి పాఠాలు బోధించిన ఆనాటి గురువులను



ఆహ్వానించి శాలువాతో సన్మానించి జ్ఞాపకాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితం మంత్రి పదవి



**చొప్పదండి ,జూన్ 8( ప్రజాజ్యోతి):**
ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ పోరాటం ఫలించిందనీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గజ్జల లక్ష్మణ్ మాదిగ, జిల్లా యూత్ అధ్యక్షులు దీకొండ కుమారస్వామి మాదిగ అన్నారు. పోరాట ఫలితంగానే మాదిగ సామాజిక వర్గానికి చెందిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు మంత్రి పదవి లభించిందని చెప్పారు. ఈ సందర్భంగా మాదిగల తరపున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

# హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడుదాం

## టివిఏసి జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఈశ్వర్ రావు కన్వీనర్ వజీర్‌లు




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూన్ 8 :**
విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ల హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడుదాం అని టివిఏసి జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఈశ్వర్ రావు కన్వీనర్ వజీర్ లు పిలుపునిచ్చారు. ఆదివారం టివిఏసి జేఏసీ ఆధ్వర్యంలో పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్టిజన్ కన్వర్షన్ కొరకు ,ఆర్టిజన్ కార్మికుల సన్నాహక సమావేశం పెద్దపల్లి జిల్లా జేఏసీ కో చైర్మన్ దుర్గం విశ్వనాథ్ అధ్యక్షతన నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై జిల్లా నాయకులు, రాష్ట్ర నా యకులు జూన్ 18న నిర్వహించబడే బహిరంగ సభ, సమ్మెనోటీసు ఇచ్చే విషయంపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ఆర్టిజన్ కన్వర్షన్ కొరకు భార్య పిల్లలతో రాబో యే జూన్ 18న బహి రంగ సభకు హాజరు కా వాలని కోరారు. అందరం కలిసిక ట్టుగా ఐక్యతను చాటు చాటాలన్నారు. సమ్మె లో పాల్గొనాల్సిన వస్తే ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్క కార్మికుడికి జేఏసీ రాష్ట్ర నాయకత్వం అండగా ఉం టుందని భరోసా ఇచ్చారు. ఈ పోరాటానికి మేధావుల మద్దతు కూడా తీసుకుంటామని పేర్కొన్నారు. అంతేకాకుండా జేఏసీ చేస్తున్న ఉద్యమంపై కుట్రలు చేస్తున్న కొందరు యూనియన్ నాయకుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 20వేల మంది ఆర్టిజన్లను కన్వర్షన్ చేయడం వలన ప్రభుత్వంపై పెద్దగా భారమేమి పడదని, కన్వర్షన్ ను అమలు చేసిన తర్వాతే జూనియర్ లైన్ మెన్, సబ్ ఇంజనీర్లు, ఆఫీస్ సబార్డినేట్, తదితర పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఒకే సంస్థలో రెండు రకాల రూల్స్ ఉండడం సరికాదని వెంటనే రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ వినియోగదారుల సంఖ్య లక్షల్లో పెరిగిందని తెలిపారు. డిటిఆర్, పిటిఆర్ సంఖ్య వేల్లలో పెరిగాయని, ట్రాన్స్ కో, డిస్కంలో వేల కిలోమీటర్ల దూరం లైన్స్ పెరిగాయని కానీ ఉద్యోగుల సంఖ్య పెరగలేదని పేర్కొన్నారుప్రభుత్వం సత్వరమే స్పందించి 20,000 ఆర్టిజన్ కార్మికులకు న్యాయం చేయాలని కోరారుఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర కార్యవర్గం సభ్యులు నరేందర్, రఘునాథ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సిఐటియు నాయకులు వాగు నాయక్ మరియు పెద్దపల్లి జిల్లా జేఏసీ నాయకులు కన్వీనర్ మట్టరాజు జిల్లా నాయకులు ఎస్ రవి, సందీప్, ప్రభాకర్, ఏ రవి, స్వప్న, జి కిరణ్, బి శ్రీనివాస్, లక్ష్మణ్, సుమన్, సత్యనారాయణ, ఆర్ శ్రీనివాస్, కుమార్, సదయ్య, రమేష్, సాగర్, అంజి, అంజద్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుని పుట్టినరోజు వేడుకలు

కొనరావుపేట:జూన్.8(ప్రజా జ్యోతి) కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ఫాష పుట్టినరోజు వేడుకలు పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా జరుపుకున్నారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కోనరావుపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాషెట్టి నాగరాజ్ గుప్తా నాయకులు పాల్గొన్నారు




# మంత్రి అడ్లూరిని కలిసిన ప్రణవ్

**వీణవంక జూన్ 8:జూన్(జూన్)**



ఆదివారం జరిగిన మంత్రివర్గ విస్తరణలో మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ధర్మపురి శాసన సభ్యుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల వారికి సమన్యాయం పాటిస్తూ మంత్రివర్గ విస్తరణ చేసిందని రాష్ట్రంలోనైనా దేశంలోనైనా కాంగ్రెస్ పార్టీ ద్వారానే అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తుందని మరొకసారి రుజువైందని వారు అన్నారు.ఈ సందర్భంగా నూతనంగా మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న వారికి శు భాకాంక్షలు తెలియజేశారు.

# మోడల్ స్కూల్‌లో ఆరవ తరగతి 17 సీట్లు ఖాళీలు

**కోనరావుపేట:జూన్. (ప్రజా జ్యోతి)**
తెలంగాణ మోడల్ స్కూల్ కోనరావుపేట్ నందు (2025-26)విద్యా సంవత్సరం నకు గాను 6 వ తరగతిలో 100 సీట్లలో మిగిలిన 17 సీట్స్ కీ అప్లై చేసుకోవడానికి స్కూల్ లో సంప్రదించండి. ఈ అవకాశం 09-06-2025 సోమవారం నుండి 18-06-2025 బుదవారం వరకు అవకాశం కలదు ఇదివరకు అప్లై చేయని వారికి ఇది ఒక అవకాశం.మీ పిల్లల సంబంధిత ధ్రువపత్రాలతో 1. స్టడీ 2.ఆధార్ 3. టి సి స్కూల్ లో అప్లై చేసుకోగలరు. మిగతా వివరాలకు స్కూల్ లో పైన తెలిపిన తేదీలలో సంప్రదించగలరు

**పాఠశాల ప్రత్యేకతలు:**
1) ఉచితంగా నోట్ బుక్స్,పుస్తకాలు పంపిణీ 2) ఉచితంగా యూనిఫాం 3) మిడ్ డే మీల్స్ 4) ఒకేషనల్ ఎడ్యుకేషన్ 5)ఏటీఎల్ ల్యాబ్ 6) అంగ్ల మాధ్యమం లో బోధన 7) సైన్స్ లాబ్స్ 8)%చీజజ% లో శిక్షణ మొదలగునవి. ప్రిన్సిపాల్, ఆంచ శివకుమార్ రెడ్డి తెలంగాణ మోడల్ స్కూల్,కోనరావుపేట్ సంప్రదించగలరు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 8
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఆలయ ఫౌండేషన్ ఉచిత కంటి వైద్య శిబిరం మండల ఇన్చార్జి కల్లేపల్లి సాగర్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున నిర్వహించారు ఈ ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది చుట్టు ప్రక్కల గ్రామాల నుండి సుమారు 800 మందికి కంటి పరీక్షలు నిర్వహించి కొందరికి అద్దాలు పంపిణీ చేశారు ఆపరేషన్ అవసరం ఉన్నవారికి హైదరాబాద్ తీసుకెళ్లి ఆపరేషన్ చేయించనున్నట్లు సీఈవో రమేష్ బాబు తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు సంధ్య గోపీలు వైద్య పరీక్షలు నిర్వహించగా ఆసుపత్రి ఇన్చార్జి పరికిపండ్ల రామ్ పర్యవేక్షించారు ఈ కార్య క్రమానికి చెర్రీ పటేల్ సామవేణ సతీష్ ఈర్ల నేతాజీ బర్ల తిరుపతి మాతంగి సతీష్ మాతంగి రాజు మెట్టు శ్రావణ్ మెట్టు సంతోష్ శిలుముల రాజేష్ కొంద్ర సతీష్ రాజమల్లు వాలంటరీగా ప్రజలకు సేవలు అందించారు వీరిని ఆలయ ఫౌండేషన్ నిర్వాహకులు అభినందించారు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాజీ జెడ్పిటిసి లంకసదయ్య మాజీ సర్పంచులు మాదాసి సతీష్ అరెల్లి రమేష్ మాజీ ఎంపీటీసీ బంగారు రమేష్ ఆసుపత్రిని సందర్శించారు



## బిజెపి పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

కరీంనగర్ రూరల్,జూన్ 08 ,(ప్రజాజ్యోతి):



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సమక్షంలో ఆదివారం పలువురు బిఆర్ఎస్ నాయకులు బిజెపి పార్టీలో చేరారు,మండలంలోని నగునూరు గ్రామ పార్టీ నాయకులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ సాయిల్ల మహేందర్,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మల్లేశం,తిరుమల్,శ్రీకాంత్ లకు బీజేపీ కండువా కప్పి బండి సంజయ్ కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్,కరీంనగర్ రూరల్ బిజెపి మండలాధ్యక్షుడు మాడిశెట్టి సంతోష్ కుమార్,బిజెపి జిల్లా నాయకులు దాసరి రమణారెడ్డి,నగునూరు గ్రామ బిజెపి నాయకులు దీపక్తేజ హరికృష్ణ మోహన్ రెడ్డి,రాజు,వినయ్, హరీష్,సంతోష్,అజయ్,అప్రోచ్,అనిల్,సాయితేజ,మునిందర్,తది తరులు పాల్గొన్నారు.

## కపిల్ విద్యా వారధి అర్హత పరీక్షకు హాజరైన 226 మంది విద్యార్థులు

అర్హత సాధించిన విద్యార్థులకు తగిన చేయూతనిస్తాం.. సంక్షేమ చారిటబుల్ ట్రస్ట్

కరీంనగర్ బ్యూరో, జూన్ 08, (ప్రజాజ్యోతి)



పదవ తరగతి లో 470 సాధించిన విద్యార్థులు, నిరుపేద, తల్లిదండ్రులు లేని విద్యార్థుల పై చదువుల నిమిత్తం సంక్షేమ చారిటబుల్ ట్రస్ట్, కపిల్ విద్య వారధి ద్వారా ఆర్థిక చేయూత నివ్వాలనే సంకల్పంతో అర్హత కలిగిన విద్యార్థుల కోసం ఆదివారం రోజున కరీంనగర్లో నిర్వహించిన అర్హత పరీక్ష కు 226 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యారు. ముఖ్యంగా అర్హత పరీక్ష లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందని , ఎంపికైన వారు ఏ కోర్సు చేసిన, జీవితంలో వారికి నచ్చిన ఏ వృత్తిలోనైనా స్థిరపడే వరకు సంస్థ ద్వారా ఆర్థిక సహాయం చేస్తుందని సంక్షేమ ట్రస్ట్ చారిట బుల్ ట్రస్ట్ బాధ్యులు ఈ సందర్భంగా తెలియజేశారు.

## రైతులకు వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ శిక్షణా



ఇల్లందకుంట,జూన్08 (ప్రజాజ్యోతి):

ఇల్లందకుంట మండలం సిరిసేడు, బుజునూర్ గ్రామాల్లో రైతులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.. ముఖ్యఅతిథిగా హాజరైన జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు సేద్య విభాగ శాస్త్రవేత్త విజయ్, గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ప్రశాంతి మాట్లాడుతూ...ఈ కార్యక్రమంను మే 29 నుండి జూన్ 12 వరకు 15 రోజులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం ప్రాముఖ్యత, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాల గురించి రైతులకు నేరుగా శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు..రైతులకు పంటల సాగులో ఎదురవుతున్న సమస్యల పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రాకేష్, మమత రైతులు పాల్గొన్నారు.

# డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

### రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్





పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), జూలై 8:

మనమంతా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఈసాల తక్కల్లపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ , వారి సతీమణి మనాలి ఠాకూర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా తథాగత భగవాన్ బుద్ధ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల చిత్రపటాలకు పూలు వేసి బౌద్ధ ఉపాసకులతో కలిసి బుద్ధ వందనం చేశారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి , పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలన్నారు. మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడాబాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించా రన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ప్రతి ఇంట్లో అంబేద్కర్ చిత్రపటం ఉంచాలని సూచించారు. రాష్ట్రంలో అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను అనుసరిస్తూ స్వేచ్ఛ వాయువులు పీలుస్తూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ను అనుసరిస్తూ పాలన చేస్తున్నామన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు 200యూనిట్లు ఉచిత కరెంట్ ఇస్తూ సన్న బియ్యం ఇందిరమ్మ ఇళ్లు అందిస్తూ రైతు సంక్షేమమే ధ్యేయంగా అంబేద్కర్ చూపిన రాజ్యాంగం బాటలో నడుస్తున్నామని తెలిపారు. బౌద్ధాన్ని స్వీకరించి భారత్ దేశం శాంతియుతంగా ఉండాలని అంబేద్కర్ కోరుకున్నారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అంబేద్కర్ విగ్రహాలు కేవలం వాడకు ఊర్లకు మాత్రమే పరిమితం కాకూడదని ప్రతి ఇంట్లో అంబేద్కర్ విగ్రహాలు పెట్టుకోవాలని, అందుకు మనం గర్వపడాలని అన్నారు. అలాగే శ్రీమతి మనాలి ఠాకూర్ మాట్లాడుతూ ౦ "డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి అందించిన సేవలు అపూర్వమైనవి. సామాజిక సమానత్వానికి అడ్డుకట్ట వేసిన వ్యవస్థలపై ఆయన పోరాటం ప్రతి భారతీయుడికి ప్రేరణగా నిలుస్తుంది. ఆయన ఆశయాలను నేటి తరం నెరవేర్చే దిశగా ముందుకు సాగాలి," అని పేర్కొన్నారు. "అంబేద్కర్ విలువలు, చరిత్ర గురించి గ్రామీణ స్థాయిలో పిల్లలకి యువతకి తెలియజేయడం మన బాధ్యత. ఈ విగ్రహం కొత్త తరం యువతకి మార్గదర్శిగా నిలవాలి," అని తెలిపారు. ఈసాల తకళ్లపల్లి గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు. కార్యక్రమం అనంతరం గ్రామ ప్రజలతో వారిద్దరూ భేటీ అయి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహ స్థాపన కమిటీ అధ్యక్షులు గాలి పెల్లి దుర్గయ్య పంచశీల జెండాను ఆవిష్కరించి గ్రామంలోని ప్రధాన రహదారిలో జై భీమ్ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. కళాబృందం నిర్వహించిన ఆటపాటలు ప్రజలను అలరించాయి. సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల నగేష్ లు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ గాలిపెల్లి శ్రీశైలం , ఆలయ ఫౌండేషన్ సీఈవో రాజేందర్, విగ్రహ దాత ఆసంపల్లి శ్రీనివాసు, శిలాఫలక దాత ఆరుముళ్ళ శ్రీనివాస్, మాదిగ మిత్ర మండలి ఉపాధ్యక్షులు కోటగిరి పాపయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి, తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, ఆల్ ఇండియా అంబేద్కర్ సంగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, న్యూ ఇండియా పార్టీ అధ్యక్షులు జె బి రాజు, బిఎస్పి పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజనర్సయ్య, నేతకాని మహర్ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గొల్ల రాజ్ కుమార్, దుర్గం కుమార్, డాక్టర్ అంబేద్కర్ విగ్రహ సాధన కమిటీ అధ్యక్షులు గాలిపల్లి దుర్గయ్య, సభ్యులు రెడ్డపాక రాములు, గాలిపల్లి వెంకటస్వామి, కాంపల్లి రాజలింగు, ఎస్ తిరుపతి మాజీ వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి, మాజీ సర్పంచ్ ముక్కెర రాజకుమారి -శ్రీనివాస్ ,బోధిసత్వ సమాజ్ అధ్యక్షులు దాదామా, ఉపాధ్యక్షులు కొండగుర్ల మల్లేష్, సెక్రటరీ కామెర మల్లేష్, గాయనీ కామెర పద్మ, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని కలిసిన బీజేపీ నాయకులు

### బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి



జమ్మికుంట, జూన్08( ప్రజాజ్యోతి ):

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ను ఆదివారం ఉదయం కరీంనగర్లోని ఆయన నివాసంలో ఇల్లందకుంట మండలం కనగర్తి గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి ఆధ్వర్యంలో కలిసి కనగర్తి గ్రామంలో ఉన్న పలు పనుల పై బడ్జెట్ కేటాయించాలని కోరగా ఎంపీ బండి సంజయ్ సానుకూలంగా స్పందించారని తెలిపారు..ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ బండి రాజు, బూత్ అధ్యక్షులు ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి,బండి సాంబరాజు, మాడిజోడి రవీందర్,దిలీప్ తదితరులు పాల్గొన్నారు..

# సిరిసేడు లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## 20ఏళ్ళ తరువాత ఒకే వేదిక పై ఉపాధ్యాయులు, విద్యార్థులు



**ఇల్లందకుంట,జూన్08( ప్రజాజ్యోతి):**
ఇల్లందకుంట మండలం సిరిసేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2004-05 సంవత్సరం లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం 20 సంవత్సరాల తరువాత ఒకే వేదికపై కలుసుకొని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు... వివిధ వృత్తులలో, ఉద్యోగులలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని తమ మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థులు తమ బాల్య మిత్రులను, ఉపాధ్యాయులను కలుసుకోవడంతో చిన్ననాడు గడిపిన విశేషాలు ఆడిన ఆటలు పాడిన పాటలు చిలిపి చేష్టలు గుర్తు చేసుకున్నారు. మొబైల్ ఫోన్ లో సెల్ఫీ ఫోటోలు తీసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. చదివిన స్కూల్ రూమ్స్ పాఠశాల ఆవరణ కలియచూసుకొని మురిసిపోయారు. స్నేహమేరా జీవితం... స్నేహమేరా శాశ్వతం అంటూ కేరింతలు కొడుతూ ఆటపాటలతో డ్యాన్సులతో అదరగొట్టేశారు. జన్మనిచ్చినది తల్లిదండ్రులైతే.. తప్పుడు మార్గంలో నడవకుండా బెత్తముతో దండించి విద్యాబుద్ధులు నేర్పి సమాజంలో మంచి మార్గంలో నడవడానికి మార్గం చూపెట్టి, జీవితానికి అర్థం చెప్పిన అప్పటి ఉపాధ్యాయుల అడ్రస్ తెలుసుకొని స్కూలుకు రప్పించుకొని శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి విద్యార్థులంతా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలు నెమరు వేసుకొని ఆడిన ఆటలు ,పాడిన పాటలు చిలిపి చేష్టలు గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మధునయ్య , జగన్మోహన్ రెడ్డి ,సర్వోత్తమ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మంగళపల్లి సంపత్, విజయలక్ష్మి, అకినపల్లి శ్రీనివాస్, పద్మావతి,బుర్ర రమేష్, రావుల రాజేశం, లక్ష్మీనారాయణ. మాట్లాడుతూ.. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులన గుర్తుపెట్టుకుని పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆహ్వానించడం గొప్ప విషయమని అన్నారు.. ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు చేస్తూ తమ కుటుంబాలను ఉన్నత స్థితిలో తీర్చిదిద్దుకోవాలని ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ భవిష్యత్తులో అందరూ ఆరోగ్యంతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు.. విద్యార్థులు తమ చేసే ఏ పనినైనా కష్టంతో కాకుండా ఇష్టంతో చేయాలని ఏ పనైనా బతుకుదెరువుకు సంబంధించిందేనని తమ చేసే వృత్తిని చిన్నతనంగా భావించకూడదని సూచించారు.. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మోటపోతుల తిరుపతి, అనగోని రాజు, గొల్లపల్లి శ్రీకాంత్, కురుమిళ్ల రాజు, డాక్టర్ కనుకుల రాజు, బీనవేని కుమార్, మర్రి తిరుపతి, మర్రి కిరణ్, బత్తిని మల్లేష్, బొమ్మిడి కిషన్, ఎర్రం రాము, కోడం రాజేశ్వరరావు, సింగిరెడ్డి సుమలత, నాగపురి మమత, తౌటు సతీష్, అనగోని సురేష్, నాగపురి సమ్మయ్య, ఎజ్జు సతీష్, భోగం రమేష్, భోగం సాయిరాం, బొమ్మడి రాజేందర్, దిడ్డి ప్రియాంక,దాసరి స్వప్న, రేణికుంట్ల మానస, వనమాల, సిరికొండ ప్రశాంతి, రజిత, ఆలేటి మానస, కొడారి అశోక్, వసంత, బైరెడ్డి సుమలత,ఎడ్ల మమత, సౌజన్య, , జీవిత, జ్యోతి, మర్రి రజిత, సంధ్య, శారద, కలాల స్వప్న, వట్టేపల్లి ఝాన్సీ, విజయ, రౌతు కళ్యాణి, కోడారి కవిత, సరిత,సంధ్య,గోనే స్వప్న, పొన్నాల మమత, వంగ దేవేంద్ర , కల్లిపెల్లి సునీత,ఏజ్జు రజిత, గుండారపు మమత తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందకుంటలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## 20ఏళ్ళ తరువాత ఒకే వేదిక పై విద్యార్థులు



**ఇల్లందకుంట,జూన్08( ప్రజాజ్యోతి):**
ఇల్లందకుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2004-05 సంవత్సరం లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం 20 సంవత్సరాల తరువాత పాఠశాలలో ఒకే వేదికపై కలుసుకొని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు... వివిధ వృత్తులలో, ఉద్యోగులలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని తమ మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థులు తమ బాల్య మిత్రులను, ఉపాధ్యాయులను కలుసుకోవడంతో చిన్ననాడు గడిపిన విశేషాలు ఆడిన ఆటలు పాడిన పాటలు చిలిపి చేష్టలు గుర్తు చేసుకున్నారు. మొబైల్ ఫోన్ లో సెల్ఫీ ఫోటోలు తీసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. చదివిన స్కూల్ రూమ్స్ పాఠశాల ఆవరణ కలియచూసుకొని మురిసిపోయారు. స్నేహమేరా జీవితం... స్నేహమేరా శాశ్వతం అంటూ కేరింతలు కొడుతూ ఆటపాటలతో డ్యాన్సులతో అదరగొట్టేశారు. జన్మనిచ్చినది తల్లిదండ్రులైతే.. తప్పుడు మార్గంలో నడవకుండా బెత్తముతో దండించి విద్యాబుద్ధులు నేర్పి సమాజంలో మంచి మార్గంలో నడవడానికి మార్గం చూపెట్టి, జీవితానికి అర్థం చెప్పిన అప్పటి ఉపాధ్యాయుల అడ్రస్ తెలుసుకొని స్కూలుకు రప్పించుకొని శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి విద్యార్థులంతా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలు నెమరు వేసుకొని ఆడిన ఆటలు ,పాడిన పాటలు చిలిపి చేష్టలు గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా మాజీ ప్రధానోపాధ్యాయులు రాజయ్య, ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, శ్యామ్ సుందర్, నాగభూషణ్, కృష్ణమూర్తి హాజరై మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులన గుర్తుపెట్టుకుని పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆహ్వానించడం గొప్ప విషయమని అన్నారు.. ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు చేస్తూ తమ కుటుంబాలను ఉన్నత స్థితిలో తీర్చిదిద్దుకోవాలని ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ భవిష్యత్తులో అందరూ ఆరోగ్యంతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు.. విద్యార్థులు తమ చేసే ఏ పనినైనా కష్టంతో కాకుండా ఇష్టంతో చేయాలని ఏ పనైనా బతుకుదెరువుకు సంబంధించిందేనని తమ చేసే వృత్తిని చిన్నతనంగా భావించకూడదని సూచించారు.. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ముషం తిరుపతి, కొత్తూరు స్వప్న ,వెంగళ రమేష్,కండే రమేష్ రావుల రవికిరణ్,రవి, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# సిరిసేడులో సరస్వతి దేవి విగ్రహావిష్కరణ

## పూర్వ విద్యార్థులను అభినందించిన గ్రామస్తులు



**ఇల్లందకుంట,జూన్08 ( ప్రజాజ్యోతి ):**
ఇల్లందకుంట మండలం సిరిసేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2004-2005 లో 10వ తరగతి పూర్వ విద్యార్థులు 20 సంవత్సరాలు తర్వాత ఒకే వేదికపై కలుసుకొని, ఐక్యమత్యంతో అందరూ కలిసి సొంత డబ్బులతో సరస్వతి దేవి విగ్రహావిష్కరణ పాఠశాల ఆవరణలో విద్య నేర్పిన గురువులతో కలిసి విగ్రహ ఆవిష్కరణ చేశారు.. విద్య నేర్చుకున్న పాఠశాలకు గుర్తుగా సరస్వతి దేవి విగ్రహం ఏర్పాటు చేసినట్లు విద్యార్థులు తెలిపారు. సరస్వతి దేవి అనుగ్రహం తో విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని కోరారు.. మొట్టమొదటిసారి సిరిసేడు ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రతిష్టాపన చేసి విద్యార్థులకు భక్తి మార్గంలోకి బాటలు వేసిన పలువురికి ఆదర్శంగా నిలిచిన పూర్వ విద్యార్థులను ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు విద్యాభిమానులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మధునయ్య , జగన్మోహన్ రెడ్డి ,సర్వోత్తమ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మంగళపల్లి సంపత్, విజయలక్ష్మి, అకినపల్లి శ్రీనివాస్, పద్మావతి,బుర్ర రమేష్,మోటపోతుల తిరుపతి, అనగోని రాజు, గొల్లపల్లి శ్రీకాంత్, కురుమిళ్ల రాజు, డాక్టర్ కనుకుల రాజు, బీన వేన కుమార్, మర్రి తిరుపతి, మర్రి కిరణ్, బత్తిని మల్లేష్, బొమ్మిడి కిషన్, ఎర్రం రాము, కోడం రాజేశ్వరరావు, సింగిరెడ్డి సుమలత, నాగపురి మమత,పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మీ నర్సింహా స్వామి ఆలయంలో స్వాతి నక్షత్ర పూజలు



**జగిత్యాల, జూన్ 8,(ప్రజాజ్యోతి)**
జగిత్యాల జిల్లా కేంద్రంలో పూరాణిపేట లోని శ్రీశివపంచాయత్ ఆంజనేయ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో స్వాతి నక్షత్ర పూజలు ఘనంగా నిర్వహించారు ఆదివారం రోజు మిరుగు ,స్వాతి నక్షత్రం సందర్భంగా పండ్లతో అలంకరణ చేసి ఘనంగా పూజలు నిర్వహించారు ముఖ్యంగా పూజలు చేస్తూ సమృద్ధిగా వర్షాలు కురిసి నష్టం కలుగకుండా పంటలు పండాలని వేడుకున్నారు పూజల అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ, ప్రసాద వితరణ చేశారు మధ్యాహన్నం విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలు అన్ని ఆలయ అర్చకులు లక్ష్మి నరసింహ స్వామి ఉపసకులు శ్రీ అరుట్ల పూర్ణచంద్ర చార్యుల పర్యవేక్షణలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, భక్తులు మాతలు, పాల్గొన్నారు.

## నేటి ప్రజా వాణి రద్దు

**జగిత్యాల టౌన్,జూన్ 08, (ప్రజాజ్యోతి)**



జగిత్యాల జిల్లాలోని జగిత్యాల కలెక్టరేట్ లో 2025 జూన్ 09 సోమవారం రోజున నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని విజ్ఞప్తి చేశారు. భూ భారతి అవగాహనా సదస్సులు జగిత్యాల జిల్లాలోని అన్ని మండలములో నిర్వహిస్తున్నందున అధికారులు భూ భారతి అవగాహన సదస్సులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ



**కొడిమ్యాల,జూన్ 08,(ప్రజాజ్యోతి):**
మండలం తిప్పాయపల్లె గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు భూమి పూజ చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలైన తమను గుర్తించి ఇళ్ళు నిర్మించి ఇస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ బుచ్చయ్య,మాజీ సర్పంచ్ మ్యాకల లత మల్లేశం,వార్డు సభ్యులు దారం రత్నాకర్ రెడ్డి,అబ్రహం,గట్ల మల్లారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు,కాంగ్రెస్ కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల,జూన్ 8, (ప్రజాజ్యోతి)**



జగిత్యాల పట్టణం లో నూతనంగా విలీనం అయిన ప్రాంతాలకు 20 కోట్లు నిధులు,జగిత్యాల పట్టణానికి స్పెషల్ గ్రాంట్ కింద 50 కోట్ల నిధులు,రాయికల్ మున్సిపల్ అభివృద్ధికి 15 కోట్లు మొత్తం గా 85 కోట్లు రాయికల్, జగిత్యాల పట్టణ అభివృద్ధికి కోరగానే నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో కలిసి పుష్ప గుచ్చన్ని అందజేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి పని చేసి జగిత్యాల పట్టణ అభివృద్ధికి, యావర్ రోడ్డు విస్తరణకు కృషి చేస్తానని,మంజూరైన నిధులతో పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పన అభివృద్ధి కి కృషి చేస్తానని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అని అన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**కొడిమ్యాల,జూన్ 08,(ప్రజాజ్యోతి):**
మండలం నమిలికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99 పదోతరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 26 సంవత్సరాల తర్వాత కలిసిన విద్యార్థులు ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆప్యాయంగా పలుకరించుకున్నారు.





## మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ని కలిసి శుభాభినందనలు తెలిపిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల, జూన్ 8(ప్రజాజ్యోతి)**
హైదరాబాద్ రాజ్ భవన్ లో జగిత్యాల జిల్లా ధర్మపురి ఎమ్మెల్యే విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కీ ఆదివారం రోజున మంత్రి గా ప్రమాణస్వీకారం చేసిన శుభ సందర్బంలో జగిత్యాల జిల్లాకు స్థానం కల్పించిన్నదుకు గాను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కీ ధన్యవాదములు తెలుపుతూ మంత్రిగా భాద్యతలు స్వీకరించిన అడ్లూరి లక్ష్మణ్ ను కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్.

---

## ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు

**కోరుట్ల జూన్ 08 ప్రజాజ్యోతి ప్రతినిధి**
కోరుట్ల మండలంలోని పైడుమడుగు జోగిని పెల్లి చిన్న మెట్టుపల్లి గ్రామాలలో ఈరోజు ఇందిరమ్మ లబ్ధిదారులు గృహ నిర్మాణ ప్రారంభ కార్యక్రమంలో భాగంగా భూమి పూజ నిర్వహించగ ఈ కార్యక్రమనికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వడి కృష్ణారావు లబ్ధిదారుల ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమంలో స్థానిక ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసిపాల్గొన్నారు జువ్వా డి కృష్ణారావు వెంట కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడుఏలేటి మహిపాల్ రెడ్డి అసిరెడ్డి రాజేష%శీ% కేడీసీసీబీ మాజీ డైరెక్టర్ ఆయా గ్రామాల కాంగ్రెస్



పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జనార్ధన్ గంగాధర్ హరీష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదా లనాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు

# పేద విద్యార్థి చదువుల తల్లికి ఆర్థిక సాయం

### బీర్ పూర్ గ్రామ యువ చైతన్య యూత్‌సభ్యులు

**బీర్ పూర్, జూన్ 8,( ప్రజాజ్యోతి)**
జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రానికి చెందిన గుండ నందిని చిన్న తనం లోనే తల్లిదండ్రులు గుండ తిరుపతి(వేణు) - మయూరి అకాల మరణం చెందగా నందిని వాల్ల నానమ్మ వృద్ధాప్యా వయసులో తన బాగోగులు చూసుకుంటుంది. చాలా కష్టపడి చదివిన నందిని బీర్ పూర్ పాఠశాల లో ఉత్తమ విద్యార్థినిగా పేరు గాంచి మంచి ర్యాంకు సాదించి బాసర ట్రిబుల్ ఐటీ లో సైతం సీటు సాదించి చదువు కొనసాగిస్తున్నది. కానీ నిరుపేద కుటుంబం కావడం వల్ల ప్రస్తుతం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని తెలియడంతో బీర్ పూర్ యువ చైతన్య యూత్ సభ్యులు ఆదివారం రోజున నందినికి 5000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అమె ఉన్నత చదువులు చదివి ఉద్యోగం సాదించాలని కోరుతూ ఇంకెవరైనా దాతలు ఆర్థికంగా



సహాయం చేసే వారు ముందుకు రాగలరని యూత్ సభ్యులు కోరుతున్నారు. ఈ కార్యక్రమం లో హరీష్, సుభాష్, మహేశ్, రఘు, మహేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను సన్మానించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**జగిత్యాల, జూన్ 8,( ప్రజాజ్యోతి)**
హైదరాబాద్ రాజ్ భవన్ లో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధర్మపురి శాసన సభ్యులు ప్రభుత్వ విప్ మంత్రి అడ్లూరి



లక్ష్మణ్ కుమార్ ను మంత్రి గా ప్రమాణస్వీకారం చేసిన శుభ సందర్భంగా మినిస్టర్ క్వాటర్స్ లో సన్మానించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి.